www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025
5
అన్నమయ్య

ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా చేపట్టాలి : జెసి

ప్రజాశక్తి- రాయచోటి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగుల పింఛన్ల, అనారోగ్య పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని జెసి ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికలాంగుల పింఛన్లు, అనారోగ్య పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియపై డిఆర్‌డిఎ, వైద్యశాఖ, తదితర అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో అనారోగ్య, వికలాంగుల పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ కోసం 12 మందితో కూడిన డాక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ బృందానికి సహకారం అందించేందుకు డిజిటల్ అసిస్టెంట్లను కూడా నియమించామని చెప్పారు. మండల ఎంపిడిఒల సహకారంతో పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని చెప్పారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ధ్రువీకరణ ప్రక్రియ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నుంచి ధ్రువీకరణ ప్రక్రియ మొదలవ్వాలని ఈ సందర్భంగా ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పిడి, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వేధింపులు తాళలేక

అంగన్వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

- సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేయాలంటూ అంగన్వాడీల ఆందోళన

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త లావణ్య

ప్రజాశక్తి - రామసముద్రం

అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీ కొండూరులో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త లావణ్య సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మ, సిడిపిఒ వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. ప్రస్తుతం ఆమె పుంగనూరులో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె కథనం మేరకు.. తాను కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. తాను విధులు నిర్వహించే అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్, సిడిపిఒ తనిఖీల నిమిత్తం వచ్చి తనను మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు. పిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న రెడ్డివారిపల్లి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలని సూపర్‌వైజర్ తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెళ్లకపోతే జీతంలో కోత విధిస్తామని, సగం వేతనం ఇవ్వాలని లేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించారని పేర్కొన్నారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగం మానేయమని ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె చెప్పారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - మదనపల్లి అర్బన్

అంగన్వాడీ వర్కర్ లావణ్య పై వేధింపులకు పాల్పడిన సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మను సస్పెండ్ చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌పై సూపర్‌వైజర్, సిడిపిఒ, అధికారులు, రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు మధురవాణి, సెక్రెటరీ రాజేశ్వరి మాట్లాడుతూ రామసముద్రం మండలం కొండూరు గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్ లావణ్య ను సూపర్‌వైజర్ వేధింపులకు గురిచేయడంతో ప్రాణం మీదికి తెచ్చుకున్నారని చెప్పారు. ఆమె ఈ పరిస్థితికి కారణమైన సూపర్‌వైజర్‌ను చంద్రకాంతమ్మను సస్పెండ్ చేయడంతో పాటు సిడిపిఒను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు నాయకులు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదేళ్లుగా సిడిపిఒ కార్యాలయంలో పాతుకుపోయిన సిబ్బంది ఇక్కడే మకాం వేయడంతో కింది స్థాయిలో ఉన్న హెల్పర్స్ అండ్ వర్కర్స్‌ను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. గత వైసిపి పాలనలో కంటే కూటమి పాలనలో అరాచకాలు వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు. అంగన్వాడీ సెంటర్‌ను విజిట్ చేయాలంటే ఆ సూపర్‌వైజర్‌కు సారె, చీర పెట్టడంతో పాటు రుచికరమైన బిర్యాని వండించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయని చెప్పారు. జీతం పెట్టాలంటే అందులో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు దారుణం అన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ప్రక్షాళన చేసి ఇక్కడున్న సిడిపిఒను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని, సిబ్బందిని బదిలీ చేసి కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీవర్కర్ లావణ్యపై వేధింపులకు పాల్పడి, ఆమె ఆస్పత్రి పాలు కావడానికి కారణమైన సూపర్‌వైజర్‌ను వెంటనే సస్పెండ్ చేసి,చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : అంగన్వాడీ వర్కర్ లావణ్యను వేధింపులకు గురి చేసిన సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం రాయచోటి ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్లతో కలిసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి బంగారు పాప, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వి సిద్ధమ్మ, అరుణ, సుమలత, సురేఖ, భూదేవి పాల్గొన్నారు.

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ఖాళీబిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మహిళలకు రోడ్డెక్కారు. రాయచోటి మండల పరిధి, చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీలోని రాజుల కాలనీ వద్ద మహిళలు ఖాళీ బిందెలతో సుండుపల్లి-రాయచోటి రహదారిపై శనివారం బైఠాయించారు. . తమ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలు మార్లు గ్రామ పంచాయతీ, మండల స్థాయి అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. వెంటనే తమ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వారికి నచ్చుజెప్పి అక్కడి నుండి పంపివేశారు.

ఎరుపెక్కిన క(గ)డప

- ఘనంగా సిపిఎం జిల్లా మహాసభ ప్రారంభం
- నగరంలో భారీ ర్యాలీ, బహిరంగసభ
- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు
- ప్రత్యేక ఆకర్షణగా మహిళల కోలాటం
- చైతన్యం నింపిన నేతల ప్రసంగాలు

కడప నగరం ఎర్రజెండా రెపరెపలతో ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా ఎర్రజెండాలు రెపరె పలాడాయి. ఉద్యమ నినా దాలు హోరెత్తాయి. కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డప్పుల వాయిద్యాలు, యువకుల కేరింతలు, మహిళలు కోలాటాలు ఉత్సాహపరిచాయి. వందలాది మంది వాలంటీర్ల కవాతు, సిపిఎం జెండాలను చేత పట్టుకుని మహిళలు ప్రదర్శనగా నడుచుకుంటూ వచ్చిన తీరు అద్యంతం ఆకట్టుకుంది. నేతల ప్రసంగాయి ఉత్తేజపరిచాయి. చైతన్య స్ఫూర్తితో అత్యంత ఉత్సాహ పూరితంగా శనివారం సిపిఎం 12వ మహాసభ ప్రారంభమైంది. శని, ఆదివారాలు రెండ్రోజులపాటు మహా సభ జరగనుంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి / కడప అర్బన్/ కడప

ఎరుపెక్కిన కడప గడప

సిపిఎం 12 వ మహాసభ సందర్భంగా శని వారం నగరం లో భారీ ప్రదర్శన జరిగింది. జిల్లా సిపిఎం శ్రేణులు నగరం లోని జియోన్ వ్యాయామ కళాశాల నుంచి 12 ఎర్రజెం డాలు, 12 భారీ బ్యానర్ల తో కూడిన ఆకట్టుకునే నినా దాలతో కూడిన భారీర్యాలీ నిర్వహించారు. రెడ్‌షర్ట్ కామ్రేడ్ల కవాతు, డప్పువాయిద్యాలు, మహిళా కోలాట నృత్య ప్రదర్శ నలు, ఆటో ర్యాలీతో రహదారి పొడవునా వినూత్న ప్రదర్శ నలతో ఆకట్టుకునే రీతిలో కోళా హలంగా ఐటిఐ సర్కిల్ బహి రంగసభ వేదిక వద్దకు చేరుకున్నాయి. వారి వెనుక సిపిఎం నాయ కులు ప్రద ర్శనగా ముందుకు నడిచారు. ఎంతో క్రమశిక్షణగా సాగిన ప్రదర్శన ఎంత గానో ఆకట్టుకుంది.

ఆద్యంతంగా ఆసక్తిగా నేతల ప్రసంగాలు

ర్యాలీ, ప్రదర్శన అనంతరం ఐటిఐ సర్కిల్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన బహిరం గసభ జరిగింది. ఈస భల్లో ముఖ్యఅతిథులుగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకరన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలను కేంద్ర కమిటీసభ్యులు ఎం.ఎ గఫూర్ తీవ్రంగా విమ ర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఎ ఫర్ అమరావతి, పి ఫర్ పోలవరం అంటు న్నారని, దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ పరిస్థితేమిటో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని హెచ్చరించారు. కడప, బద్వేల్, పోరుమామిళ్ల, బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో పేదల అనుభవిస్తున్న భూములకు, ఇళ్లు, ఇళ్ల స్థలా లకు పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుస రిస్తున్న ధోరణిని సునిశితంగా విమర్శించారు. గోదావరి నుంచి బనకచర్ల అనుసంధానం పేరుతో ఆడుతున్న బూటకపు రాజకీయా లను లెక్కలతో సహా విడమరిచి చెప్పారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కుటు ంబంతో సహా అసువులు బాస్తుంటే కేంద్ర, రాష్ట్రప్రభు త్వాలు ఏమి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేరళ తరహాలో రైతాంగ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులు బలవన్మరణాలకు పాల్ప డబోరని వివరించారు. భూములను కార్పొరేట్ సం స్థలకు కట్టబెట్టేం దుకు ముఖ్యమంత్రి ఉవ్విలూరుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఒప్పందాల్లోని అవినీతిని వెలికి తీయడానికి ఇద్దరూ తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, స్కీమ్ వర్కర్లు, కార్మికులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కా రమవుతాయని తెలి పారు. అనంతరం సిపి ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శివకుమార్, మనోహర్, ఐ.ఎన్ సుబ్బమ్మ మాట్లాడుతూ కెసి కెనాల్ స్థిరీకరణ, బ్రహ్మం సాగర్ ఉప కాల్వలు పను లు చేపట్టకపోవ డంతో సు మారు 1.20 లక్షల ఎక రాలు నిరు పయోగంగా మారు తోందన్నా రు. అంతకు ముందు జిల్లా కార్యదర్శి జి. చంద్ర శేఖర్ మాట్లా డుతూ గత మూడేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను పున: సమీక్షించుకుని, రాబో యే మూడేళ్ల రాబోయే మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలను గుర్తించి, 12వ మహా సభలో వాటి పరిష్కా రానికి సంబంధించిన ప్రణా ళిక రూపకల్పన చేస్తా మన్నారు. కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ నూరు శ్రీనివా సులరెడ్డి, దస్తగి రిరెడ్డి, అన్వేష్, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, సుంకర రవి, వీరణాల శివ నారాయణ, శివకుమార్, రాహుల్, చిన్ని, విజయ్, ఉదయ్, బద్వేల్ శ్రీనివాసులు, భైరవప్రసాద్, సునీల్, గౌసియాబేగం, ముంతాజ్, రాజామణి, తిరుపాల్, ప్రకాష్, నారాయణ, ఐద్వా నాయకులు షంషాద్ పాల్గొన్నారు.

బహిరంగ సభ వేదికపై అభివాదం తెలుపుతున్న సిపిఎం నాయకులు

'మధ్యాహ్న భోజనం'ను పటిష్టంగా అమలు చేయాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -ములకలచెరువు

జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని, అధికారులందరూ ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా అమలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణాన్ని ఏర్పాటుచేసి పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపచాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తంబలపల్లి టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి సాయినాథ్, నాయకులు గుత్తికొండ త్యాగరాజు, సురేష్, కె.వి రమణ, రెడ్డప్ప రెడ్డి, వైజి సురేంద్ర, నీలకంఠ రెడ్డి, ఎంపిడిఒ హరినారాయణ, తహశీల్దార్ ప్రదీప్, ఎంఇఒ వెంకటరమణ పాల్గొన్నారు.

రాయచోటి : విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థులలో సృజనాత్మకతకు నాణ్యమైన భోజనమే పునాది అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జెసి స్వయంగా భోజనాన్ని వడ్డించి, కళాశాలలోనే భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి కృష్ణా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఆయన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలని పేర్కొన్నారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ శంకరయ్య, టిడిపి నాయకులుచెంగా ఈశ్వరయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, కొండా భాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : మంత్రి

స్కీమ్ మోటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-రామాపురం

రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని రవాణా మంత్రి మండిపల్లి రాప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కుమ్మరపల్లెలో మంత్రి గ్రామంలో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుమ్మరపల్లి గ్రామంలో చాలా రోజులుగా నీటి సమస్య అధికంగా ఉండేదని, దీంతో బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు సరఫరా చేశామన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆర్డబ్ల్యుఎస్ అధికారులు మండలాలలో పర్యటించి నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో బోర్లు వేసి పైప్ లైన్ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎకె సోలార్ ఏజెన్సీస్ ప్రారంభం

రాయచోటి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని జామియా మసీద్, తానా సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎకె సోలార్ ఏజెన్సీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ రాయచోటి పట్టణంలో సోలార్ ఏజెన్సీస్ ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్ ను వినియోగించాలన్నారు. సోలార్ విద్యుత్ వాడటం వల్ల ప్రతి ఒక్కరు డబ్బు ఆదా చేయవచ్చునన్నారు.

వికెట్ కీపర్‌గా విఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి-పీలేరు

ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు వికెట్ కీపర్‌గా పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ విద్యార్థి కె. హేమంత్ కుమార్ ఎంపికయ్యాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం పీలేరు నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిపురం వి.ఎస్.సి.ఎస్ క్రీడా మైదానంలో అండర్ -12 జట్టు కోసం క్రీడాకారుల ఎంపిక చేసింది. ఈ సందర్భంగా విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల నేత వడ్లమూడి మాధవి శనివారం పీలేరులో మీడియాకు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతోమాట్లాడుతూ తమ విద్యాసంస్థలో 7వ తరగతి చదువుతున్న కె. హేమంత్ కుమార్ రెడ్డి క్రికెట్ జట్టు ఎంపికలో తన ప్రతిభ చాటాడని అన్నారు. ఇందుకు పీలేరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచ్ నాగరాజ తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. ప్రత్యేకంగా సిడిసిఏ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, కోచ్ సునీల్, సిడిసిఏ సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. క్రికెట్ జట్టుకు ఎంపికైన హేమంత్ కుమార్ ను స్కూల్ యాజమాన్యంతో పాటు అతని తల్లిదండ్రులు కూడా అభినందించారు.

తల్లిదండ్రులతో హేమంత్‌కుమార్

హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి

దాతల సహకారం హర్షణీయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బసినికొండ పంచాయతీ, రామాచార్లపల్లె సర్వే నెంబర్ 971లో 6.58 ఎకరాల స్థలంలో హిందూ శ్మశాన వాటికి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షణీయమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్‌లో దాతలు జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు రూ.50వేలు, కౌన్సిలర్ నాగార్జున బాబు రూ.50 వేలు, బసినికొండ గ్రామకమిటీ అధ్యక్షులు పూలగంటి నటశేఖర్ రూ.25 వేలు, ఎన్.వి.ఆర్ సురేంద్ర రూ.10వేలు, కంచర్ల రంగస్వామి నాయుడు రూ.10వేలు విరాళాలను శ్మశాన వాటికి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డివి రమణకు ఆర్.జె.వెంకటేష్ సమక్షంలో అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం అతిపెద్ద హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారని,అప్పుడు దాతలు స్మశాన వాటిక అభివృద్ధికి విరాళాలు ప్రకటించగా నగదు రూపంలో అందించారని తెలిపారు. ముస్లింలు సైతం హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి విరాళాలు ఇవ్వడం మదనపల్లెలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కత్తి లక్ష్మన్న పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సేవా కార్యక్రమాలలో అంతర్జాతీయ వ్యాప్తంగా తనదైన ముద్రవేస్తున్న వాసవి, వనిత క్లబ్ మదనపల్లె నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ నాగ సుప్రజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా పొనగంటి అమరనాథ్, కార్యదర్శిగా పబతి మునిరాజ, కోశాధికారిగా కురపాటి కిషోర్‌బాబును ఎన్నుకున్నారు. వనిత క్లబ్ అధ్యక్షురాలిగా ముంటిమడుగు శ్వేత, కార్యదర్శిగా భానురేఖ, కోశాధికారిగా బెంగళూరు సంధ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగ సుప్రజ మాట్లాడుతూ వాసవి, వనిత క్లబ్‌ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం శుభసూచకమని అన్నారు. వీటిని మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు పనిచేయాలని కోరారు. నూతన కార్యవర్గం నూతనోత్సాహంతో పనిచేసి క్లబ్ కీర్తి ప్రతిష్టలను పెంచాలని తెలిపారు. అనంతరం మదనపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ కార్యక్రమాలకు ఆర్యవైశ్య సంఘం సంపూర్ణ మద్దతు అందిస్తుందన్నారు. అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మదనపల్లె అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా గవర్నర్ తేజ యశస్వి గుప్తా, రాచపల్లి బాలాజీ, కృష్ణమూర్తి, సురేష్ బాబు, నాగలక్ష్మి, వెల్వలూరి వెంకటేష్ బాబు, ఎస్.సురేష్ బాబు, వాసవి, వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కుబడి!

ప్రజాదృష్టి

జిల్లాలో కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర శాఖా మంత్రి జితేంద్రసింగ్ పర్యటన మొక్కుబడి పర్యటనను తలపించింది. ఆస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపికైన జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండల పర్యటనలో భాగంగా డ్రోన్‌ల పరిశీలన మినహా ఎటువంటి సామాజిక హితం నెరవేరలేదని చెప్పవచ్చు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని గండికోట ప్రాజెక్టు సందర్శన మినహా ఎటువంటి ప్రజోపయోగ కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాల్లేవు. ప్రధాని మోడీ కార్యాలయానికి సన్నిహితుడైనప్పటికీ జిల్లాకు ఎటువంటి ప్రయోజనమూ చేకూరని పరిస్థితి కనిపించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇవ్వడం మినహా ఎటువంటి ప్రయోజనం లభించని వైనం విస్మయాన్ని కలిగించింది. ప్రధాని మోదీ కార్యాలయానికి సన్నిహితుడనే ప్రచారం చేసుకున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎటువంటి ప్రయోజనాన్ని సాధిం చలేకపోవడం నిరుత్సాహాన్ని కలిగించింది. జిల్లాకు చెందిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి నేతలు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఆవశ్య కతను వివరించడం, ఆ ప్రాంతాన్ని సందర్శింపజేయడం, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని వివరించి సాను కూలతను రాబట్టుకునే ప్రయత్నం చేసి ఉండాలి. కానీ ఇటువంటి ప్రయత్నం చేయడంలో కూటమి నాయకులు విఫలమయ్యారని చెప్పవచ్చు. జిల్లాకు చెందిన కూటమి నాయకులు, జిల్లా అధికార యం త్రాంగం ఆయనకు ప్రదక్షిణలు చేయడం ఆశ్చర్యాన్ని కలిగించింది. కేంద్ర మంత్రి జిల్లా పర్యటనకు ఎందుకు వచ్చారు. ఆయన శాఖ పరిధిలో ఏమి పరిశీలన చేశారు. జిల్లాకు ఎటువంటి ప్రయోజనం సిద్ధించిందని పరిశీలన చేసుకుంటే తీవ్ర నిరుత్సాహాన్ని మిగిల్చింది. బిజెపి నేతలు పదవులు పొందడంలో ముందు వరుసలో ఉండటం మినహా దేశానికి ఎటువంటి ఉపయోగం లేకపోవడం గమనార్హం. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారుకు చెందిన రాష్ట్ర వైద్యశాఖా మంత్రి సత్య కుమార్ జిల్లాలోని పులివెందుల, మదనపల్లి మెడికల్ కళాశాలల ప్రవేశాలకు అనుమతి పొందడంలో విఫలం కావడం తెలిసిందే. ఆయన నిర్వహించిన ఘనకార్యం మరువక ముందే మరో కేంద్ర మంత్రి ఇటువంటి తరహా ఘన కార్యాన్ని తలపించేలా పర్యటి ంచడం విస్మయాన్ని కలిగిస్తోంది. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో తరగ తుల నిర్వహణకు మోకాలడ్డిన కారణంగా వందలాది మంది మెడి కల్ సీట్లు కోల్పోయిన వైనాన్ని మరుకమునుపే ఇటువంటి పేలవ పర్యటన తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించింది. నాటి తరహా చందంగా తాజాగా కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ మూడ్రోజుల పర్యటనను పోల్చు కోవచ్చునడంలో సందేహం లేదు. గండికోట ప్రకృతి శోయగాలను ఆస్వాదించడం మినహా ఆయన పర్యటనలో ఏమీ లేదనే వాదన విని పిస్తోంది. కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ పరిధిలో గండికోట అభివృ ద్ధికి తన వంతు తోడ్పాటు అందించి ఉంటే బాగుండేది. ఆయన మంత్రిత్వశాఖ పరిధిలో జిల్లా అభివృద్ధికి సంబంధించి ఎటువంటి ప్రయోజనం లభించకపోవడం తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించిందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైసిపి జిల్లా ఉపాధ్యక్ష, అధికార ప్రతినిధుల నియామకం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా కురబలకోట మండలానికి చెందిన బైసాని చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బైసాని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి, గడికోట శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. **రాయచోటి :** వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా పల్లపు రమేష్‌ను నియమించినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. పల్లపు రమేష్ చిన్న నాయకుడుగా పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వారి సేవలను గుర్తించిన పార్టీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం చేపట్టడంపై నియోజక వర్గంలోని బలిజిన,బడుగు వర్గాలలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్, తన నియామకానికి సహకరించిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, నారు వలలు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింత పట్టుదల, ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. **కలకడ:** పీలేరు నియోజకవర్గ వైసిపి అధికార ప్రతినిధిగా జి.జయరామయ్య ఎన్నికయ్యారు. గత కొన్నేళ్ళ గా వైసిపిలో పనిచేస్తూ అధిష్ఠానంలో గుర్తింపు పొందిన జయరామయ్యకు అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం సంతోషదాయకమని నియోజక వర్గ నాయకులు పేర్కొన్నారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గతంలో జెడ్‌పిటిసిగా పనిచేయడం జరిగిందని తెలిపారు. పార్టీకీ ఆయన చేసిన సేవలను గుర్తించి పీలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించడం తనకు ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జయరామయ్య తెలిపారు. **రాజంపేట అర్బన్ :**వైసిపి అధికార ప్రతినిధిగా పొలినేని విశ్వనాథరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు విడుదల చేసినట్లు విశ్వనాథరెడ్డి తెలిపారు. మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు త్రిమూర్తిలాపుకుల కృతజ్ఞతలు తెలిపారు. డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, జిల్లా నాయకులు దండు గోపి ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వనాథ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి పెట్టి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు రమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిలో విద్యా కమిటీల పాత్ర కీలకమైందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో కొత్తగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీలకు విధి-విధానాలు, బాధ్యతల గురించి, విద్యాహక్కు చట్టం అంశాలు, సమకాలీన అంశాలు, పాఠశాలలోని సమకాలీన పాఠశాల అంశాలు, వాటి పరిష్కారాలపై వివరించారు. సామాజిక తనిఖీలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలలో నిరంతరం అనుసంధానంగా ఉండి ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నందలూరు

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు ఆదివారం నుంచి 8వ తేదీ వరకు కాకినాడలో నిర్వహిస్తున్నట్లు నందలూరు నాయకులు షేక్ రౌఫ్‌బాషా హరనాథ్,రమేష్, కృపానందం,సుధాకర్, తెలిపారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో ర్యాలీ, మహిళా చైతన్య సభ, ప్రతినిధుల సభ, విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నందలూరు నుంచి 10 మంది హాజరవుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆనంద్,కిరణ్ బాబు, ఇమామ్ భాషా, రెడ్డన్న, నారాయణ, నరసింహులు పాల్గొన్నారు.

విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-వీరబల్లి

జడ్జి అబ్రహం చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారని విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి తెలిపారు. శనివారం మదనపల్లి అక్షయ ఫంక్షన్‌హాల్‌లో జాతీయ స్థాయిలో మానవ అక్రమ రవాణా అరికట్టడంపై కార్యక్రమాలు చేపట్టిన ఎన్జీఒ ప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారు. వాక్ ఫర్ ఫ్రీడమ్, ఎ1, మహిళామండలి ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి జడ్జి అబ్రహం పాల్గొన్నారు.ఎన్జీఒలు చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. వీరబల్లికి చెందిన విఆర్‌డిఎస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రరెడ్డిని శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై గ్రామాల్లో ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫెలిషియా, అబ్రహం యుఆర్ఎ, సుభద్ర, మనిరత్నం, వెలుగు భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

తంబళ్లపల్లి టిడిపిలో మరోసారి భగ్గుమన్న విభేదాలు

- మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి గ్రూపుల మధ్య రగడ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి నియోజకవర్గంలో మరోసారి టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. శనివారం రాష్ట్ర రవాణా,క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటన నేపథ్యంలో తెలుగు తమ్ముళ్ల మధ్య ఫ్లెక్సీలు రగడ రాజుకుంది. బి.కొత్తకోట జ్యోతి చౌక్ వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న జయచంద్రారెడ్డి అనుచరులను మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ అనుచరులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత కొంతకాలంగా జి.శంకర్ యాదవ్ గ్రూపు వర్సెస్ జయచంద్రారెడ్డి గ్రూపుగా నియోజకవర్గంలో టిడిపి కార్యక్రమాలు విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించడంతో కేడర్ కు సన్నా నంటా విరుచుకుపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పుట్టినరోజు, నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటనకు వస్తుండడంతో ఆ ఫ్లెక్సీలపై జయచంద్రారెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గీయులు తెలుసుకొని ఫ్లెక్సీలు కట్టే చోటుకు వచ్చి ఇంకోసారి కట్టండి, మా ఫ్లెక్సీలపైన కట్టొద్దని తెలిసి చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని జోక్యం చేసుకోవడంతో తెలుగు తమ్ముళ్లు శాంతించారు.

కళాశాలకు మైక్ సెట్ అందజేత

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.30 వేలు విలువగల మైక్ సెట్‌ను శనివారం బత్తిన నాగార్జున విరాళంగా అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని మైక్‌సెట్‌ను అందించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, హెచ్‌ఓ లెక్చరర్ భాస్కర్, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తూ అన్ని కార్యక్రమాలకు ఉపయోగపడేలా మైక్ సెట్ ఇవ్వడం నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నందలూరు

రైల్వే కార్మికుల న్యాయమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయడంలో మజ్దూర్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని గుంతకల్లు డివిజన్ అధ్యక్షులు ఎం.భాషా తెలిపారు. నందలూరు రైల్వే కేంద్రంలోని మజ్దూర్ యూనియన్ కార్యాలయానికి విచ్చేసిన బి. ఎమ్. భాషా ను, ఆయనతో పాటు చదువుకున్న చిన్న నాటి స్నేహితులు, శనివారం శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బి. ఎమ్. భాషా మాట్లాడుతూ, గుంతకల్లు డివిజన్ లో పనిచేసే రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, మజ్దూర్ యూనియన్ బలోపేతానికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఎమ్. స్నేహితులు అల్లం అశోక్ కుమార్, భీమా శ్రీధర్, బోనాసి నరసింహులు, మహమూద్, మేడా సూర్యనారాయణ రెడ్డి, సూరు, గులామ్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' అద్భుత పథకం : ఎమ్మెల్యే



నందలూరు : విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అద్భుత కార్యక్రమమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జూనియర్ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా లాంఛనంగా ప్రారంభించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన భోజనం ఇంటర్ విద్యార్థులకు అందించాలని మంచి ఉద్దేశంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టి ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ మూర్తి, ఎంఇఒలు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, సిబ్బంది రెడ్డెప్పరెడ్డి, శివ పార్వతి దేవి పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు ఉర్దూ జూనియర్ కళాశాలలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తూ ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం పేద విద్యార్థులకు ఒక వరమని అన్నారు. భోజనంతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తున్నారని తెలిపారు.అనంతరం విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లవ కుమార్, ఎంఈఓ-2 సుబ్బరాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఉర్దూ స్కూల్ హెచ్‌ఎం, స్కూల్ కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహీద్, టిడిపి పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌రాజు, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు. **కలకడ:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం హర్షణీయమని మండల తెలుగు యువత అధ్యక్షులు తారకేశ్వర్ కొనియాడారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు కలకడ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ జయభారతి, వైస్ ప్రిన్సిపల్ రమణయ్య, ఎంపిడిఒ అబ్దుల్ రహీమ్, టిడిపి నాయకులు బరకం శ్రీనివాసులు రెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు ఇంజేటి తారకే శ్వర్‌లు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోం దని అందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. **కలికిరి:** మహల్ ఉర్దూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగ సురేష్ ప్రారంభించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనం తినడానికి కోసం స్టెయిన్ లెస్ కంచాలు, గ్లాస్‌లను పంపిణీ చేశారు. భోజనంతో పాటు ఉడికించిన గుడ్లు వడ్డిం చారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు మస్తాన్‌వలి, షకీల్ అహ్మద్‌బాషా, హుస్సేనీ, భార్కతుల్లా, ఇస్మాయిల్ ఖాన్, అయూబ్ ఖాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** రైల్వేకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ వై నరసింహ మూర్తి ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యహ్న భోజన పథకం రాష్ట్ర ఖాది, పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కెకెచౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ సుందరంబాబు, హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు ఉమాశంకర్, చెంగల్ రెడ్డి, ప్రసాద్ వర్మ,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నగర పంచాయతీ కమిషనర్ జి.వి.పల్లవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్, భీమేశ్వరాచారి, ప్రిన్సిపల్ గోపాల్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఒ ఉపేంద్రారెడ్డి, ఎంఇఒ త్యాగ రాజు, సిఆర్ నాగసుబ్బరాయుడు, ఉన్నత పాఠశాల ప్రధనోపాధ్యాయులు శ్రీనివాస్, జూనియర్ కళా శాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంకటరాముడు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రెడ్డి శేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, సిఆర్‌పి సుధాకర్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, ఎంఇఒ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్‌కలసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, కళాశాల అధ్యాపకులు ఎం.రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ పిఒ పి.ఇందుశేఖర్, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **రామసముద్రం :** రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిడిపి మండల అధ్యక్షులు గౌని వారి విజయ్ కుమార్‌గౌడ్ చేతులు మీదుగా ఇంటర్ విద్యార్థులకు మధాహ్నం బోనం పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు, ఎంపిడిఒ భానుప్రసాద్, ఎంఇఒలు హేమలత, ఆంజనేయులు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. **వీరబలి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తహశీల్దార్ శ్రావణి, ప్రిన్సిపల్ అజంతుల్లా, ఎంఇఒ కృష్ణయ్య, టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్ చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నందలూరు:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని నందలూరు జూనియర్ కళాశా లలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇ ఒలు నాగయ్య, అనంతకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ప్రధానో పాధ్యా యులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రౌఫ్‌బాషా, వైసిపి ఆర్గనైజేషన్ సెక్రెటరీ గొబ్బిళ్ళత్రినాథ్, సౌమ్యనాథస్వామి ఆలయ మాజీ చైర్మన్ సౌమిత్రి, ఉప సర్పంచ్ ఇబ్బు, వైసిపి నాయకులు గీతాల నరసింహారెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, పెను బాల నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ

పుల్లంపేట : లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రజాశక్తి-నందలూరు

అంధుల కోసం ఆరు చుక్కల లిపిని కనుగొని లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవమయ్యారని పాటూరు పంచాయితీ నీటి సంఘం అధ్యక్షులు ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ఇసుక పల్లె భవిత కేంద్రంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కన్నులు కోల్పోయిన బ్రెయిలీ అంధుల కోసం లిపిని కనుగొని వారిని అనేక రంగాల్లో ముందుండే విధంగా మార్గదర్శకంగా నిలిచి బ్రైలీ చేసిన సేవలను కొనియాడారు కొనియాడారు. సందర్భంగా అంధ విద్యార్థులకు బ్రెయిలీ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమ్మిళిత ఉపాధ్యాయులు రంగస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని గలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ల లిపి ప్రదాత లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పాఠశాల ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బ్రెయిలీ పట్టుదలకు మారు పేరని, కఠోర శ్రమకు ఆదర్శ జీవితాలకు వన్నెల దిద్దిన వాడని అన్నారు. వైకల్యాన్ని జయించి అనుకున్న పనిని సాధించిన మహనీ యుడని, అంధుల అక్షర ప్రదాత బ్రెయిలీ అని కొనియాడారు. **తంబళ్లపల్లి:** తంబళ్లపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంధుల కొరకు ఆరు చుక్కల లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ అంధులకు ఆరాధ్య దైవమని అన్నారు. చిన్నతనంలోనే కన్నులు కోల్పోయిన బ్రెయిలీ ప్రత్యేక లిపిని కనుగొని వారిని అనేక రంగాల్లో నూ ముందుండే విధంగా మార్గదర్శకత్వం వహించారని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు త్యాగ రాజు, సిఆర్ నాగసుబ్బ రాయుడు, స్థానిక తంబళ్లపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు కవితాబాయి, వెంకట్ కుమార్, ఐఇఆర్‌టి టీచర్స్ రేఖ, శ్రావణి పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మదనపల్లె గ్రామీణ మండలం, పొన్నూటిపాళెం సచివాలయం పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించి పరిష్కరించాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వైసిపి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ సర్వేల పేరుతో వైసిపి నాయకులు పేదల భూములను కబ్జాలు చేశారని విమర్శించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించి బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా రైతుల అందజేసిన వినతులను రెవెన్యూ అధికారులు సాయంత్రం ఐదు గంటల లోపు పరిష్కరించాలని, పరిష్కారం కానివి ప్రణాళిక బద్ధంగా విచారించి బాధిత రైతులకు తగు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ సదస్సులో నోడల్ ఆఫీసర్ అమర్నాథ్‌రెడ్డి, తహశీల్దార్ ఖాజాబీ, ఆర్ఐ శర్మ మండల సర్వేయర్ రెడ్డి శేఖర్, సచివాలయం ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **పుల్లంపేట :**భూ సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి పేర్కొన్నారు. శనివారం తిప్పాయపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో అధికంగా ముటేషన్, పెన్షన్, రేషన్ కార్డులు అధికంగా దరఖాస్తులు రైతుల నుండి అధికారులకు అందుతున్నాయని పేర్కొన్నారు. దేవసముద్రం రెవెన్యూ సదస్సులో 91 దరఖాస్తులు రావడం జరిగిందని అందులో రెవెన్యూ 73, రేషన్ కార్డులు 4,

మదనపల్లి: రైతుల భూ సమస్యలను వింటున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

దేవాదాయ శాఖ 3, గృహ నిర్మాణం 1, ఎంపిడిఒ1, సర్వే కోసం 9 రావడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుశీల్ కుమార్, మండల సర్వేయర్ శ్రీరాములు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **రామాపురం :**భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని మండల టిడిపి గాలివీటి సురేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం సచివాలయంలో శనివారం తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూదందాలు, కబ్జాలు విపరీతంగా జరిగాయని అన్నారు. వారి నుంచి విముక్తి కలిగించి పేద ప్రజలకు న్యాయం చెయ్యాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రజలకు తమకు ఎలాంటిభూ సమస్యలు ఉన్న సదస్సులలో ఫిర్యాదులు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. తహశీల్దార్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో రీసర్వేలో కొలతలు సమస్యలున్నా, ఒకరి భూమి ఇంకొకరి పేరుతో మారి ఉన్నా, 1బి అడంగల్ సమస్యలు ఉన్న ఫిర్యాదులు ఇవ్వవచ్చని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్‌పిటిసి నాగ సుబ్బారెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

'మిట్స్'లో మేధో సంపత్తిపై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి : అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్ అండ్ డి విభాగం వారు మేధో సంపత్తి హక్కులపై విద్యార్థులకు అవసగానాసదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీ లోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు మంత్రిత్వ శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్ ఐపిఆర్ సతీష్‌కుమార్, ఐపి సలహాదారు న్యాయవాది, జయా ఐపి వ్యవస్థాపకులు స్వర్ణ శ్రీవాస్తవ పాల్గొన్నారు. మేథో సంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారని, వీటిపై లభించే హక్కులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని చెప్పారు. మేథస్సు ద్వారా మనుషులు సృష్టించిన వస్తువులు, ఇతర కష్టార్జితంపై అన్ని హక్కులు, దాని సృష్టికర్తకే ఉంటాయని అన్నారు. మన దేశంలో చాలా రకాల మేథో సంపత్తి హక్కులు అమల్లో ఉన్నాయన్నారు. కాపీరైట్, పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, ట్రేడ్ సీక్రెట్లు వంటివన్నీ ఈ విభాగంలో ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాల చట్టాల్లో మేథో సంపత్తి హక్కులను చేర్చారని అన్నారు. న్యాయ వ్యవస్థల్లో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. సృజనాత్మకత, ఆవిష్కరణలు వృద్ధి చెందే వాతావరణాన్ని పెంపొందించడం దీని ముఖ్య లక్ష్యమని, అధ్యాపకులు వీటి పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు తమ తెలివితేటలతో సృష్టించే ఆవిష్కరణ, డిజైన్లు, చిహ్నాలు, పేర్లు, చిత్రాలు వంటివి ఐపిఆర్ జాబితాలో ఉంటాయని, వీటికి వ్యక్తుల మనసు, తెలివితేటలు ప్రాణం పోస్తాయని అన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువ రాజ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకులకు ఇలాంటి విలువైన సమా సమాచారాన్ని అందించిన అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడ్వైజర్ ఆర్‌అండ్‌డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విహారయాత్రలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి -రైల్వేకోడూరు

సాయిదత్త(ఫైల్ ఫొటో)

జిల్లాలోని శేషాచల అడవులలో విహారయాత్రకు వెళ్లిన సాయిదత్త(26) అనే విద్యార్థి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి చెందిన ఆరుగురు గిరి, సాయిదత్త (చనిపోయిన విద్యార్థి), కేదార్, మోహన్, మల్లి, దినేష్ విద్యార్థులు అడవుల లోని గుంజన వాటర్ ఫాల్స్ చూసేం దుకు వెళ్లారని అన్నారు. దారితప్పి వాగేటి కోన సమీపంలో నీటి గుండంలో మునిగి సాయి దత్త అనే విద్యార్థి ఈత రాకపోవడంతో నీటి గుండంలో మునిగి మృతి చెందాడని తెలిపారు. మిగతా ఐదుగురిని తెల్లవారుజామున పోలీసులు, అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టి క్షేమంగా తీసుకువచ్చారని చెప్పారు. ఈ విహారయాత్ర గురించి పోలీసులు అటవీశాఖ అధికారులు విచారిస్తున్నారు.

బావిలో పడి వివాహిత..

నిమ్మనపల్లె: బావిలో పడి ఓ వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన నిమ్మనపల్లి మండలంలో శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కొమ్మిరెడ్డిగారిపల్లెకు చెందిన కె.రమణ, రెడ్డమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె ఎస్.రెడ్డి జ్యోతి (25)కి వాల్మీకిపురం మండలం పత్తేపురంకు చెందిన ఎస్.కిరణ్‌కుమార్‌కు ఇచ్చి సుమారు ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగిందన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ అన్యోన్యంగానే ఉన్నారని, వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నారన్నారు. మూడు రోజుల క్రితం మృతురాలు ఎస్.రెడ్డి జ్యోతి కొమ్మిరెడ్డిగారిపల్లిలోని తన పుట్టింటికి వచ్చిందన్నారు. తరచూ ఆమె కడుపు నొప్పితో, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేదని తెలిపారు. కడుపునొప్పి తాళలేక శనివారం ఉదయం సుమారు తొమ్మిది గంటల సమయంలో పల్లెకు సమీపంలోని రాణి బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు మృతదేహాన్ని అతి కష్టం మీద బావిలో నుంచి బయటకు తీసుకువచ్చారని వివరించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఎఎస్ఐ జిలానీబాషా, హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, కానిస్టేబుళు హరి సంఘటన స్థలానికి చేరుకొని మహిళ మృతికి గల కారణాలను సేకరించారు. మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

క్షణికావేశంలో నాయి బ్రాహ్మణ యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. మదనపల్లిలో తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు, మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కొత్తపల్లె పంచాయతీ, కొత్తఇండ్లలో కాపురం ఉంటున్న మదన్ మోహన్ కుమారుడు వి.సోమశేఖర్ (26) కదిరి రోడ్డులోని సుందర్ రాజా పెట్రోలు బంకు దగ్గర ఓ సెలూన్ షాపులో పనిచేస్తున్నాడు. శనివారం విధులకు వెళ్ళకుండా ఇంటిపట్టునే ఉన్న సోమశేఖర్‌కు ఫోన్ రావడంతో మాట్లాడుకుంటూ ఇంటిలోనికి వెళ్లి గదికి గడియ పెట్టుకున్నాడు. ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో తల్లిదండ్రులు స్థానికులు సాయంతో తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా, సోమశేఖర్ అప్పటికే ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లి తాలూకా సిఐ కళా వెంకటరమణ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనం తరం కేసు నమోదు చేసి, పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతికి కారణాలు తెలియ రాలేదని సిఐ తెలిపారు.

రెండు కార్లు ఢీ : పలువురికి గాయాలు

ప్రజాశక్తి : పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద శనివారం మధ్యాహ్నం రెండు కార్లు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ మహేష్ నాయుడు వివరాల మేరకు..తిరుపతి నుంచి కడప వైపుకి వెళున్న కారు ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టినట్లు తెలి పారు. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవటంతో కారులో ఉన్న వారికి చిన్న చిన్న గాయాలతో ప్రాణా పా యం నుంచి బయటపడ్డారని అన్నారు. సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గాయపడిన క్షతగాత్రులను ప్రథమ చికిత్స కోసం రైల్వే కోడూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-కలకడ

ముగ్గురు వ్యక్తులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి కృష్ణమోహన్ తెలిపారు. మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీ, బండమీద పల్లె ఎస్‌సి కాలనీ వాసి యాకల రెడ్డప్పపై ఇదే గ్రామానికి చెందిన మహేష్ నాయుడు, వీరాంజనేయులు నాయుడు, ప్రసాద్ నాయుడు అనే వ్యక్తులు గత డిసెంబర్ 17న కులం పేరుతో దూషించి దాడి చేయడంతో 19న ముగ్గురిపై ఎస్‌సి ,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదైనట్లు తెలిపారు. శనివారం రాయచోటి డిఎస్‌పి కృష్ణ మోహన్ ఎనుగొండపాలెం పంచాయతీ, దిగువ పాల్యంలో బాధితుడు రెడ్డప్ప పై దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధితుడు రెడ్డప్ప కుటుంబాన్ని పరామర్శించి దాడి జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఉన్న సాక్షులను విచారించినట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తామని తెలిపారు. డిఎస్‌పి వెంట కలకడ ఎస్ఐ రామాంజనేయులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య ఎస్‌సి సంఘ నాయకులు గుండ్లూరు రవీంద్ర పాల్గొన్నారు.

బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న డిఎస్‌పి కృష్ణమోహన్

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-నందలూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మదన్ మోహన్ హన్ పురం టిడిపి నాయకులు చుక్క యానాది పేర్కొన్నారు. మండలం లోని టివిపురం గ్రామంలో టిడిపి పార్ల మెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు సహకారంతో నిర్వహిస్తున్న జై హనుమాన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఆనందం కోసం క్రీడలు అవ సరమని అన్నారు. గ్రామాలలో ఇటువంటి టోర్నమెంట్ల వల్ల యువతలో ఐక్యత కలుగుతుం దన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు శీను, టంగుటూరు సర్పంచ్ మెయిద్దీన్, గంగనపల్లి శీను, హరి పాల్గొన్నారు.

పోలి చెరువు ఆక్రమణలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని పోలి చెరువు దాదాపు వేలాది ఎకరాల విస్తీర్ణం ఉండగా, గత వైసిపి ప్రభుత్వంలో వందలాది ఎకరాలు ఆక్రమణకు గురైందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పేర్కొన్నారు. తక్షణమే పోలి చెరువు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జా దారుల నుండి చెరువును రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై అన్నారు. శనివారం పోలిలో జరిగిన రెవెన్యూ గ్రామ సదస్సులో తహశీల్దార్‌కు పోలి చెరువు ఆక్రమణపై వినతి పత్రం అందజేశారు. కొండలను సైతం పిండి చేసి వందలాది ఎకరాలను ఆక్రమించుకున్నారని అన్నారు. చెరువులను సైతం ఆక్రమించుకుని, ఫిని షింగ్ ఏర్పాటు చేసుకున్నారని, వీటన్నిటిపై విచారణ చేపట్టాలని తహశీల్దార్‌ను